జాతీయ స్థాయి హాకీ పోటీలకు మాన్వకలక్ష్మి

గోల్నాక, జూన్ 21: జాతీయ స్థాయి హాకీ పోటీలకు అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌కు చెందిన మాన్వికలక్ష్మి ఎంపికైనట్టు హైమావతి పాఠశాల ప్రిన్సిపల్ ఆవుల నిరంజన్ తెలియజేశారు. ఈనెల 22వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో ఈ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సాధారణ కుటుంబానికి చెందిన మాన్వికలక్ష్మి రెండు సంవత్సరాలుగా హాకి ప్రాక్టీస్ చేసి జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైందని తెలిపారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మాన్వికలక్ష్మిని అభినందించారు.

జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం ప్రక్షాళన

● టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ అధికారుల బదిలీలు

అబిడ్స్, జూన్ 21: జీహెచ్‌ఎంసీ-14వ సర్కిల్ కార్యాలయం టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రక్షాళన చేపట్టారు. కొంత కాలంగా టౌన్ ప్లానింగ్ విభాగంపై అనేక విమర్శలు వస్తున్న నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వివిధ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీలు, సెక్షన్ అధికారుల బదిలీలలో భా గంగా 14వ సర్కిల్ కార్యాలయం పరిధిలోని అసిస్టెంట్ సిటీ ప్లానర్, సెక్షన్ అధికారి ఇద్దరినీ బదిలీ చేసి వారి స్థానంలో నూతన అధికారులను నియమించారు. 14వ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న మంజుల సింగ్ ను కులి కుతుబ్షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కి బదిలీ చేసి ఆమె స్థానంలో కూకట్పల్లి సర్కిల్లో విధులు నిర్వహిస్తున్న రమేశ్ కుమార్ ను నియమించారు. అదే విధంగా సర్కిల్ సెక్షన్ అధికారిగా ఉన్న నరేశ్‌ను చార్మినార్‌కు బదిలీ చేసి ఆయన స్థానం లో ఫలక్‌నుమా సెక్షన్ అధికారిగా ఉన్న మహేందర్‌ను నియమించారు.

ట్యాక్స్ వసూళ్లలో అవగాహన అవసరం

సదస్సులో పాల్గొన్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, జూన్ 21 : తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రెడ్ హిల్స్ లో గల ఫ్యాప్సీ భవన్‌లో జీఎస్టీ , ఇన్‌కమ్‌టాక్స్ చెల్లింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. కమర్షియల్ టాక్స్ కమిషనర్, ఐఏఎస్ అధికారి హరిత, జాయింట్ కమిషనర్ అరవిందరెడ్డి పాల్గొని రాష్ట్ర పన్నుల ఆదాయం ఎలా పెంచాలో అసోసియేషన్ సభ్యులకు సూచనల ద్వారా వివరించారు. పలు అంశాలలో సమగ్ర విశ్లేషణ, సమస్యల పరిష్కారం, సందేహాల నివృత్తిపై అవగాహన కల్పించారు. టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ మెంబర్స్ డైరెక్టరీని ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కే. నర్సింగరావు, అసోసియేషన్ ఛీఫ్ అడ్వైజర్ పీవీ సుబ్బారావు, వక్తలు చార్టర్డ్ అకౌంట్స్ ఆశిష్, గణేశ్, శీరీశ్, ఉపాధ్యక్షులు కేవీ రమణమూర్తి, బీ దుర్గాప్రసాద్, కార్యదర్శి పీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతి వేడుకలు అంబర్‌పేట విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్‌సార్ చిత్రపటానికి సంఘ సభ్యులు నివాళులర్పించారు. అధ్యక్షుడు గొట్టాల వినోద్‌చారి, ప్రధాన కార్యదర్శి పి.వేణుగోపాల్‌చారి, సలహాదారులు పడకండి అంజయ్యచారి, శ్రీహరిచారి, సంపత్‌కుమార్‌చారి, మురళి, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

– కాచిగూడ, జూన్ 21

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

యోగా మాస్టర్ వర్మను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట/ కాచిగూడ/ గోల్నాక, జూన్ 21: అంతర్జాతీయ యోగాడేను అంబర్‌పేట నియోజకవర్గంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పాల్గొని మాట్లాడుతూ.. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. అనంతరం యోగా మాస్టర్ హనుమంత రావు వర్మను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ, బీఆర్ఎస్ నాయకులు బి.లింగంగౌడ్, బి.నర్సింగ్‌రావుయాదవ్ పాల్గొన్నారు. అలాగే బాగ్‌అంబర్‌పేట డివిజన్ తిలక్‌నగర్ చౌరస్తాలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో కార్పొరేటర్ బి.పద్మావెంకట రెడ్డి విద్యార్థులతో కలిసి యోగా చేశారు. నల్లకుంట డివిజన్ మాతృశ్రీ పాఠశాల మైదానంలో కార్పొరేటర్ వై.అమృత ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు పాల్గొన్నారు. డీడీ కాలనీలోని నారాయణ ఒలంపియాడ్ స్కూల్ లో యోగా డేను నిర్వహించారు. జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం బాలపరమేశ్వరరావు, ప్రిన్సిపాల్ సవిత పాల్గొన్నారు.

ప్రతిరోజూ యోగా సాధన చేయాలి..

యోగాదినోత్సవంలో పాల్గొన్న నాంపల్లి కోర్టుల ఇన్‌చార్జి జిల్లా జడ్జి సురేశ్

నాంపల్లి కోర్టులు : ఆరోగ్యానికి ప్రతిరోజూ ఉదయాన్నే మేల్కొని యోగా సాధన చేయాలని హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, నాంపల్లి కోర్టుల ఇన్‌చార్జి జిల్లా జడ్జి సురేశ్ అన్నారు. నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్, హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ సంయుక్తంగా శనివారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావిద్ పాషా, కార్యదర్శి ఎన్వీ రమణగౌడ్ సమక్షంలో యోగా దినోత్సవ నిర్వహించారు. నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికిశోర్, ప్రధాన కార్యదర్శి ఎన్వీ.రమణ గౌడ్, ఉపాధ్యక్షుడు రవీందర్, చంద్రమోహన్, మహిళా ప్రతినిధి పద్మావతి, గ్రంథాలయ కార్యదర్శి స్రవంతి, స్పోర్ట్స్ కార్యదర్శి సాయిచంద్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీలత, డిఫెన్స్ కౌన్సిల్ డి.అనంతరఘు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి యోగా చేస్తున్న బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

భారతీయ సంస్కృతిలో యోగా అంతర్భాగం..

తెలుగు యూనివర్సిటీ : భారతీయ ప్రాచీన సంస్కృతిలో యోగా అంతర్భాగమని తెలుగు యూనివర్సిటీ వీసీ ఆచార్య వెల్దండ నిత్యానందరావు అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంత రావు, డాక్టర్ పద్మ ప్రియ, ఉద్యోగులు, యోగా అభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

యోగా చేస్తున్న హైస్కూల్ విద్యార్థులు

జీహెచ్‌ఎంసీ గ్రౌండ్‌లో యోగా చేస్తున్న డాక్టర్ గౌతమ్‌రావు, విద్యార్థులు

యోగాలో నల్లకుంట కార్పొరేటర్ వై. అమృత

సీపీఎల్‌లో రిటైర్డ్ పోలీసులతో కలసి యోగాసనాలు వేస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్

తెలుగుయూనివర్సిటీ : యోగాలో పాల్గొన్న వీసీ నిత్యానందరావు, విద్యార్థులు

యోగాసనాలు వేస్తున్న జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ – అబిడ్స్

యోగాలో పాల్గొన్న కార్పొరేటర్ ఉమాయాదవ్

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాసనాలను వేయించారు. కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎల్. ఉమారాణి అధ్యక్షులుగా వహించగా ముఖ్య అతిథిగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నుంచి ఆర్ ప్రసన్న కుమార్ హాజరయ్యారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కె. కృష్ణారావు, డైరెక్టర్లు టి. రాకేశ్‌రెడ్డి, ఆర్. ప్రదీప్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బీఎల్ రాజు, డైరెక్టర్ వి. అనూరాధ, డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్‌బాబు పాల్గొన్నారు. – అబిడ్స్

యోగా దినోత్సవాన్ని కోటి లోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, ప్రిన్సిపాల్ డాక్టర్ లోక పావని, డాక్టర్ తేజస్విని మనోజ్ఞ పాల్గొని యోగా చేశారు. – సుల్తాన్ బజార్, జూన్ 21

ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ, అధ్యాపకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కే. శోభా రాణి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. చంద్ర ముఖర్జీ విద్యార్థులను అభినందించారు. – సుల్తాన్‌బజార్, జూన్ 21

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్న పురస్కరించుకొని మెహిదీపట్నం పుల్లారెడ్డి డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులు యోగాసనాలు వేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ యోగా ఆచార్యులు భరణి యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా లంగర్ హౌస్‌లోని కేంద్రీయ విద్యాలయలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు యోగాసనాలు వేశారు. – మెహిదీపట్నం, జూన్ 21

సైఫా బాద్‌లో గల సింగరేణి భవన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుభానీ, ఉద్యోగులు, పొరుగు సేవల సిబ్బంది యోగా గురువులు మురారి మోహన్ నేతృత్వంలో యోగాసనాలు వేశారు. – తెలుగు యూనివర్సిటీ, జూన్ 21

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గన్ ఫౌండ్రీ డివిజన్లో యోగాసనాలు చేస్తున్న కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీష్మ దంపతులు. (అబిడ్స్, జూన్ 21)

జిల్లా కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవో జిల్లా శాఖ

టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు విక్రమ్‌కుమార్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్ శాఖ అసోసియేట్ ప్రెసిడెంట్ కె. ఆర్. రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు సుజాత, గీత, ఖలీద్ అహ్మద్, ముఖీమ్ ఖురేషిలతో హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు నూతన కలెక్టర్‌కి మొక్క, పుస్తకాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి తమ యూనియన్ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని కలెక్టర్‌కి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

– సుల్తాన్ బజార్, జూన్ 21

కష్టపడి చదువుతే అద్భుత విజయాలు సాధ్యం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ శశికాంత్, పాల్గొన్న మాజీ ఎంపీ శ్రీనివాసరావు

కాచిగూడ, జూన్ 21: పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడి చదివితేనే అద్భుత విజయాలు సాధిస్తారని ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె.శశికాంత్ అ న్నారు. అవంతి డిగ్రీ పీజీ కళాశాల ఆధ్వర్యంలో అచీవర్స్ డే-ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్-2025 కార్యక్రమాన్ని శనివారం బర్కత్ పుర డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓయూ ప్రొఫెసర్ శశికాంత్, బేర్ కాడియ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కంట్రీ హెడ్ దేభాషిష్ ఘోష్, అవంతి గ్రూప్ వ్యవస్థాపకుడు, మాజీ మంత్రి ఎం. శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.ప్రియాంక, శ్రవణ్ కుమార్, నందీష్, హెచ్ఆర్ డాక్టర్ వై. జయప్రద, డాక్టర్ రాకేష్, డాక్టర్ అప్పారావు, కళాశాల కార్యదర్శి సాయిరాం పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ జేఏసీ ఆవిర్భావం

దేవాదాయ ధర్మాదాయ శాఖ జేఏసీ సమావేశంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు

కాచిగూడ, జూన్ 21: తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న ఉప కమిషనర్లు, సహాయ కమిషనర్లు, ప్రధాన కార్యాలయ సిబ్బంది, మఫ్‌సిల్ సిబ్బంది, కార్యనిర్వాణాధికారులు, దేవాలయ సిబ్బంది, ప్రధాన దేవాలయ ఏఈఓలు శనివారం రాత్రి కాచిగూడ తుల్జాభవన్‌లో సమావేశమై దేవాదాయ ధర్మాదాయ శాఖ జేఏసీగా ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ జేఏసీని ఏర్పాటు చేసినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వ శాఖల ఉద్యోగులను దేవాదాయ ధర్మాదాయ శాఖకు డిప్యూటేషన్‌పై కార్య నిర్వాణాధికారులుగా తీసుకురావడానికి జరి గే ప్రయత్నాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ సర్వీస్‌కు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించి, అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. జేఏసీ ప్రతినిధులు సంధ్యారాణి, విజయరామరావు, కె. రామాంజనేయులు, ఎస్.బాబు, శంకర్, పల్లవి, రమణ, నరేందర్, ఎస్.అంజనారెడ్డి, సుదర్శన్, శ్రావణ్, రంగారెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న తన్వి,రేష్మి కూచిపూడి అరంగేట్రం

కూచిపూడి రంగ ప్రవేశం చేస్తున్న తన్వి, రేష్మి

రవీంద్రభారతి, జూన్ 21: ప్రముఖ నాట్య గురువు నేమాని విశ్వశాంతి శిష్యురాలు తన్వి, రేష్మిలు శ్రీవిశ్వ కూచిపూడి అండ కొప్పుల ఫ్యామిలి ప్రముఖ నాట్య గురువు నేమాని విశ్వశాంతి వద్ద కూచిపూడి నృత్య శిక్షకులుగా చేరి కూచిపూడి నృత్యంలో శిక్షణ పొంది, శనివారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో కూచిపూడి అరంగేట్రం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సంగీత నాటక అకాడమీ పూర్వ చైర్మన్, దీపాంజలి వ్యవస్థాపకురాలు దీపికారెడ్డి, ప్రముఖ కూచిపూడి నాట్యగురువు వనజా ఉదయ్ కొండపర్తి, సిద్దేంద్ర యోగి కళా నిలయం వ్యవస్థాపకులు, డైరెక్టర్ ఎన్.ఎన్‌వి సత్య బాను తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి తన్వి, రేష్మిల కూచిపూడి అరంగేట్రం చేశారు. తన్వి, రేష్మిలు చదువుతోపాటు చిన్ననాటి నుంచే కూచిపూడి నృత్యంపై మక్కువతో మొదటి గనపతి స్తోత్రంతో తన నృత్యప్రదర్శను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు దీపికారెడ్డి మాట్లాడుతూ.. కూచిపూడి నృత్యం మన పూర్వీకులు ప్రసాదించిన ప్రాచీన నాట్యకళ అని ఆ కళను భారతీయులు నేర్చుకొని మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలని అన్నా రు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతోపాటు కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తన్వి,రేష్మి తల్లిదండ్రులు , కూచిపూడి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభకు ముందు తన్వి, రేష్మి ప్రదర్శించిన కూచిపూడి రంగ ప్రవేశం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నది.

ఫంక్షన్‌హాల్ పెండింగ్ పనులు పూర్తి చేసేలా చొరవ చూపండి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు పుష్పగుచ్ఛ అందిస్తున్న గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, జూన్ 21: చుడీబజార్‌లోని మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసేలా చొరవ చూపాలని గోషామహల్ బీఆర్ఎస్ నేత ఎం.ఆనంద్ కుమార్ గౌడ్ మాజీ మంత్రి, సనత్ నగర్ శాసన సభ్యులు తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కోరారు. శనివారం తలసానిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. చుడి బజార్‌లో పెండింగ్‌లో ఉన్న రామ్ మనోహర్ లోహియా (మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్) నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులపై ఒత్తిడి తేవాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయడం జరిగిందని, 8 ఏళ్లుగా నిర్మాణ పనులు పూర్తి చేయకుండా మధ్యలోనే నిలిపివేశారన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేస్తే మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ స్థానిక ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. స్థానిక ప్రజలు ఫంక్షన్ హాల్‌లో శుభకార్యాలు చేసుకునేందుకు డబ్బులేక్క ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆనంద్ కుమార్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జీహెచ్‌ఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్, చీఫ్ ఇంజినీర్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. స్పందించిన తలసాని వెంటనే పెండింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు సిఫారసు చేశారు. సమస్య పరిష్కరించాలని సిఫారసు చేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ బందు మిత్ర సేవా సంఘం ప్రతినిధులు సుమన్ కుమార్, వెంకటేశ్, దినేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతిని చాటిచెప్పాలి..

తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన భాగ్యనగర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ప్రతినిధులు

చార్మినార్ : ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఉమ్మడి దేవాలయాల ప్రతినిధులను కోరారు. భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గోపిశెట్టి రాఘవేందర్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఆయన కార్యాలయంలో తలసానిని కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ మాజీ చైర్మన్ జనగామ మధుసూదన్ గౌడ్, హరిబౌలి బంగారు మైసమ్మ ఆలయ కమిటీ ప్రతినిధి మల్యాల మధుసూదన్ యాదవ్, ప్రతినిధులు భవానీశంకర్, గురునాథరెడ్డి, ఆనంద్, శంకర్‌యాదవ్ ఉన్నారు.

సుదీర్ఘ పోరాటాల వల్లే ఉద్యోగాలు

రవీంద్రభారతి : ఐఎన్‌టీయూసీ కాంగార్ యూనియన్ సుదీర్ఘ పోరాటాల వల్లే ఉద్యోగులకు ఉద్యోగాలు,ప్రమోషన్లు లభిస్తున్నాయని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి అన్నారు. సేవరజీ బోర్డులో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతూ రాజిరెడ్డితోపాటు యూనియన్ ప్రధాన కార్యదరిశ సురేష్‌బాబు, అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామరాజు, నేతలు ఆర్.సత్య రఘునాథ్, నరేందర్,ప్రసాద్, గణేశ్, జంగారెడ్డి తదితరులు హైదరాబాద్ హెచ్ ఎండబ్ల్యూడబ్ల్యూ, ఎస్‌బీ ప్రధాన కార్యాలయంలో చీఫ్ జనరల్ మేనేజర్ వినోద్ భార్గవను కలిసి వనతి పత్రం అందజేశారు. టెక్నీషియన్ గ్రేడ్ 2 సివిల్ బ్రాంచ్ ప్రమోషన్‌లు పొంది, ఖాళీఅయిన (17) పోస్టులను అర్హులైన ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. వచ్చేవారంలో ప్రమోషన్స్ ఆర్డర్స్ రిలీజ్ చేస్తానని చీఫ్ జనరల్ మేనేజర్ వినోద్ భార్గవ హామీ ఇచ్చారని తెలిపారు.

వీధి దీపాలను పర్యవేక్షించండి

తెలుగు యూనివర్సిటీ, జూన్ 21: నాంపల్లి నియోజకవర్గం పరిధిలో పలు బస్తీల్లో ఇటీవల స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదని ఫిర్యాదులు ప్రజల నుంచి అందినా సంబంధిత అధికారులు, సిబ్బంది స్పందించక పోవడం శోచనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫిరోజ్ ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన విద్యుత్ సిబ్బంది శనివారం పలు ప్రాంతాల్లో వీధి దీపాల పనితీరును పరిశీలించి మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కె. రవితేజ, ఆసిఫ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు నరేశ్, రాకేశ్‌భాయ్, ఎ-బ్లాక్ అధ్యక్షుడు జి. వెంకటేశ్ వాల్మీకి నగర్ (ఆసిఫ్‌నగర్ డివిజన్)లో విద్యుత్ సిబ్బంది చేస్తున్న స్ట్రీట్ లైట్లు మరమ్మతులను పర్యవేక్షించారు.

యోగా గురువు రామకృష్ణశాస్త్రికి జాతీయ యోగారత్న అవార్డు ప్రదానం

యోగా గురువు రామకృష్ణ శాస్త్రికి అవార్డు 2025ను ప్రదానం చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

అబిడ్స్ జూన్ 21: ఆరోగ్యంగా ఆనందమయ జీవితం గడపడానికి యోగా ఎంతో దోహదం చేస్తుందని, ప్రధాని మోదీ చొరవతో అన్ని దేశాలు యోగా దినోత్సవం జరుపుకుంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ యోగా గురువు సంగనబోయిన రామకృష్ణ శాస్త్రికి జాతీయ యోగారత్న అవార్డు 2025ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రదా నం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అంబర్‌పేట్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు ఎం.శ్యామ్ రాజ్ ముదిరాజ్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ జి.వేణుగోపాల్, ఆరెకటిక సంఘం కార్వాన్ డివిజన్ సంఘ నాయకులు బి. సూర్య తదితరులు పాల్గొన్నారు.

బోనాల నిర్వహణకు.. కృషి చేయాలి

జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, దేవాదాయశాఖ కమిషనర్ వెంకటరావులతో ఉత్సవ కమిటీ చైర్మన్ చంటిబాబు

మెహిదీపట్నం,జూన్ 21 : తెలంగాణ ఆషాఢ తొలి బోనం ఘనంగా నిర్వహించడానికి అధికారులు కృషి చేయాలని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, దేవాదాయశాఖ కమిషనర్ వెంకటరావు అన్నారు. శనివారం లంగర